01ATP18F_01ATP18F.qxd 18-06-2024 PM 10:06 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 19 జూన్ 2024 పేజీలు : 04

జిల్లా మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీ రామ్ శుభాకాంక్షలు

మంత్రి సత్యకుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

మంత్రి పయ్యావుల కేశవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలకమైన శాఖలు రావడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లాకు వచ్చిన పయ్యావుల కేశశ్‌ను, అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా జిల్లాకు వచ్చిన సత్యకుమార్‌ను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని మంత్రి నివాసంలో పయ్యావుల కేశవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పదవి రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. పయ్యావుల కేశవ్ మంత్రి కావడం సంతోషంగా ఉందని, ఆయన జిల్లాకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన సత్యకుమార్‌కు పరిటాల సునీత ఘన స్వాగతం పలికారు. సత్యకుమార్, పరిటాల సునీత, శ్రీరామ్ ఇతర ఎమ్మెల్యేలతో కలసి అనంతపురం నుంచి ధర్మవరం వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు ధర్మవరం చ ఏరుకున్న తర్వాత పరిటాల సునీత అక్కడికి వెళ్లి దుర్గమ్మ దేవస్థానం దగ్గర సత్యకుమార్‌కు స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దేవస్థానంలో జరిగిన పూజా కార్యక్రమాలలో సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ గార్లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలక శాఖలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముగ్గురు మంత్రులు వారి వారి శాఖలను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. వారు జిల్లాకు కూడా మెరుగైన సేవలందిస్తారని సునీత అన్నారు.

ఉద్యమంలా చెట్ల పెంపకం

-మొక్కలు, చెట్లు నాటి వాటిని సంరక్షించడం అందరి బాధ్యత

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

- పెద్ద కౌకుంట్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటిన మంత్రి

ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్లలోని పీహెచ్‌సీ ఆవరణంలో మొక్కలు నాటుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

జిల్లాలో ఉద్యమంలా చెట్లు, మొక్కలు పెంపకం చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంగళవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డీఎఫ్ఓ వినీత్‌కుమార్ తదితరులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జపనీస్ టెక్నిక్ అయిన మియావాకీ సైంటిఫిక్ పద్ధతిలో వివిధ నమూనాలలో చెట్లను నాటడం మొదలు పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్లా మొక్కలు పెంపకం చేపట్టాలని, మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించాలని సూచించారు. దగ్గరగా, రకరకాలుగా మొక్కల పెంపకం చేపట్టాలని, మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యతని, నాటిన వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ వినీత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ, మెగా ప్లాంటేషన్ కార్యక్రమాలు కళ్యాణదుర్గం, రాయదుర్గంలోని నగర వనాల అభివృద్ధి గురించి వివరించారు. మియానాకీ టెక్నీక్‌లో చెట్లను నాటడం, ఈ పద్ధతి జపాన్‌లో మోదట అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజా ప్రతినిధులు

బికె.పార్థసారథికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా అధ్యక్షులు, మాజీ గ్రంథాలయ చైర్మన్

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా అనంతపురం జిల్లా విచ్చేసిన సందర్భంగా ఆయనను జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపి పార్థసారథి, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఈ సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన బికె.పార్థసారథి అత్యధిక మెజార్టీతో విజయం సాధజంచిన సందర్భంగా అనంతపురం టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్‌లు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

మంత్రితో జిల్లా ప్రజా ప్రతినిధులు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి అపూర్వ స్వాగతం

- యర్రాయిపల్లి వద్ద మంత్రికి అఖండ జన నీరాజనం

ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

భారీగా తరలివచ్చిన కూటమినేతలు, కార్యకర్తలు

బత్తలపల్లి, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, వైద్య విద్యశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు మండల సరిహద్దు వద్ద టిడిపి, జనసేన. బిజేపి నేతలు అఖండ స్వాగతం పలికారు. అడుగడుగునా గజమా లలతో జన నీరాజనాల మద్య ర్యాలీ కొనసాగింది. మంగళవారం ధర్మవరం నియోజకవర్గ ఎంఎల్ఏ బిజేపి నేత సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మంత్రి వర్గం లో వైద్య, ఆరోగ్య, వైద్య విద్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొ దటిసారి నియోజకవర్గానికి వస్తుండడంతో మండల సరిహద్దు అయిన యర్రాయిపల్లి వద్దకు పెద్ద ఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు చేరుకుని గజమాలలతో స్వాగతం పలికారు. పలువురు నాయకులు పుష్ప గుచ్చాలు అందించి చేతులు కలిపారు. అంతకు ముందు యర్రా యిపల్లి వద్దకు మంత్రి చేరుకోగానే ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సిఐ ఆరోహణ రావు, ఎస్ఐ శ్రీనివాసులులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ, డప్పుల మోతల మద్య, కార్యకర్తలు నినాదాలు చేస్తుండగా ఓపెన్‌టాప్ కారులో మంత్రితో పాటు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం, జనసేన ఇంచార్జ్ చిలకం మధుసూదన్‌రెడ్డి తరలివచ్చిన కూటమి నేతలకు అభివాదం చేస్తూ బత్తలపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. బత్తలపల్లి కూడలికి చేరుకోగానే అక్కడికి పెద్ద ఎత్తున విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు మంత్రితో పాటు టిడిపి, జనసేన ఇంచార్జ్‌లు అభివాదం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. యర్రాయిపల్లి నుండి వేల్పుమడుగు బస్టాప్ వరకు సాగిన ర్యాలీలో పలుచోట్ల మంత్రికి గజమాల లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయ కులు కోటి సూర్యప్రకాష్‌బాబు, ఆకులేటి వీరనా రప్ప, చల్లా శ్రీనివా సులునాయుడు, కోటి గోపినాథ్, టిడిపి మండల కన్వీనర్ నారాయ ణరెడ్డి, అమర్నాథ్‌చౌదరి, సుబ్బరాయుడు, సురేంద్రనా యుడు, జక్కంపూడి నాగభూషణ, గంటాపురం జగ్గు, సంగాల సూరి, తాళ్లూరి సతీష్, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు వున్నారు.

మలేరియా, డెంగీ నియంత్రణకు

కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త

జిల్లాలో మలేరియా, డెంగీ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ నివారణకు అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో శానిటేషన్, క్లోరినేషన్, స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి పనులు సకాలంలో చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు. మలేరియా సిబ్బంది సహకారంతో అన్ని వసతి గృహాలను ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ చేయించుకోవాలని జెడి సాంఘిక సంక్షేమ అధికారికి ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు చెత్త తొలగించడం, మురుగునీరు సక్రమంగా పారేటట్లు చేయాలని, లోలయింగ్ ఏరియాస్ గుర్తించి వాటిని మట్టితో కప్పి పూడ్చాలని, మురుగునీరు నిల్వ వున్న గుంతల్లో ఆయిల్‌బాల్స్ వేయించాలని, యాంటి లార్వా ఆపరేషన్ కట్టుదిట్టంగా చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అన్ని తాగునీటి ట్యాంకులను క్లోరినేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, మండల అభివృద్ధి అధికారులు తప్పక పర్యవేక్షించాలని తెలియచేశారు. మత్స్యశాఖకు చెందిన అధికారులు లార్వాను తిని దోమల సంతతి అరికట్టే గాంబూజియా చేప పిల్లలను ఎన్ని ఉత్పత్తి చేస్తున్నారు ఎక్కడెక్కడ గుంతల్లో వదులుతున్నారన్న వివరాలు పంపాలన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి జిల్లాలో మలేరియా, డెంగీ వంటి జ్వరాల అదుపునకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డిపిఓ ప్రభాకర్‌రావు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, సహాయ మలేరియా అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మలేరియా విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి

ఖర్చుల తుది జాబితాలను అందించాలి

- ఎన్నికల ప్రక్రియలో అధికారుల పనితీరు భేష్ - జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు.

శ్రీసత్యసాయి జిల్లా జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి.

సార్వత్రిక ఎన్నికలు 2024 పార్లమెంట్,అసెంబ్లి నియోజకవర్గాలకు పోటి చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ని ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటి చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై అభ్యర్థులు మరియు ఏజెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని,ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్ వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఈ నెల చివరి వారంలో వ్యయ పరిశీలకులు వస్తారని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి ముగ్గురు పరిశీలకులు రావడం జరుగుతుందని. వారం రోజులు ఇక్కడే ఉంటారని,వారు అభ్యర్థుల అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకొవాలని,ఏదైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొవాలన్నారు.అనంతరం ఎన్నికలలో అధికారుల పనితీరు సూర్పిదాయకం అని,అధికారులు సిబ్బంది కృషి సహకారంతో జిల్లా సార్వత్రిక ఎన్నికలు విజయవంతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు తెలిపారు.అదే సూర్పితితో జిల్లాలో అన్ని శాఖల అధికారులు కృషిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కొరారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కొండయ్య,స్టాటిస్టిక్స్ మానిటరింగ్ కమిటి అధికారి బాలాజి.వ్యవసాయ అధికారులు,అభ్యర్థులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానిస్తున్న కలెక్టరేట్ అధికారులు

పెనకచెర్ల డ్యాంను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పెనకచెర్ల డ్యాంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

డ్యాంపై వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలంలోని పెనకచెర్ల డ్యాంను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్యాంకు సంబంధించిన 1, 2, 13, 14 రేడియల్ గేట్లు దెబ్బతిన్నాయని, గేట్లకు సంబంధించిన విద్యుత్ సరఫరా లేదని, జనరేటర్ ఏర్పాటు చేశారని, ఇది కూడా మరమ్మ త్తులకు గురైంద న్నారు. అంతేకాకుండా నార్త్, సౌత్ కెనాల్‌కు సంబంధించిన గేట్లు ఎక్కడివక్కడ పని చేయకుండా కిలుము పట్టాయన్నారు. ఈ గేట్ల ద్వారా కాలువలకు నీటిని వదలడం జరుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వ హాయం లోనే అధికారులు మిడ్ పెన్నార్, పెనకచెర్ల డ్యాంకు సంబంధించి 5.3 కోట్ల అంచనాతో నివేదిక అందించినా కూడా అప్పటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆమె వివర్శించారు.

వచ్చే వర్షాకాలంలోపు తక్షణం మరమ్మత్తులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశించారు. పూర్తి గా పునరుద్ధరణ పనుల కొరకు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ద్విసభ్య కమిటీ సభ్యులు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి విశాలాక్ష్మి, ఏఈ రమణారెడ్డి, ఏడబ్ల్యూఈఈ సురేంద్ర, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

02ATP18_02ATP18.qxd 18-06-2024 PM 10:08 Page 1

మంత్రి,ఎంపిలను సన్మానించిన బిజెపి నేతలు

మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్ మంగళవారం తొలిసారిగా జిల్లాకు వచ్చిన నేపథ్యంలో మంత్రితో పాటు ఎంపి అంబికా లక్ష్మినారాయణను బిజెపి, విశ్వహిందూపరిషత్ నాయకులు ఘనంగా సన్మానించారు. గుంతకల్లు నియోజవర్గానికి అన్ని విధాలుగా అండగా వుండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ బాలకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, నాయకులు రంగరాజులు, శ్రీనివాసులు, మాణిక్యం, బాబయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజినేయులు, రామకృష్ణ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు సంబరాలు

న్యాయవాదులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

గుత్తి, జూన్ 18 ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వం రూపొందించిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో మంగళవారం గుత్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. చట్టం రద్దుకు తాము ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రత్నం, కార్యదర్శులు చంద్రశేఖర్, నవీన్, సీనియర్ న్యాయవాదులు మనోహర్, రసూల్, సుబ్రమణ్యం, చలపతి, కబర్‌బేగం, టిడిపి లీగల్ సెల్ సభ్యులు ఫకృబాష, శీనా, ఓబులేసు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 60 కేజీల విత్తనం సరిపోతుంది

-రైతులకు సూచించిన మండల వ్యవసాయాధికారి శుభకర్

రైతుతో కలిసి వేరుశెనగ విత్తనం వేస్తున్న మండల వ్యవసాయాధికారి శుభకర్

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

ఖరీఫ్ పంటకాలంలో వేరుశెనగ సాగుచేసే రైతులు ఎకరాకు 60 కేజీల విత్తనం వేసుకుంటే సరిపోతుందని మండల వ్యవసాయాధికారి శుభకర్ సూచించారు. కొందరు రైతులు 100 కేజీల నుంచి 120 కేజీల వరకు విత్తనాన్ని విత్తుతున్నారని దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు పెరగడమే కాకుండా దిగుబడిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో హరిజన వన్నూరప్ప అనే రైతు వేరుశెనగ విత్తనం విత్తుతుండగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో శుభకర్ మాట్లాడుతూ ప్రతి రైతు కచ్చితంగా విత్తనశుద్ధి చేసుకోవాలని మంకోజెబ్ 3 గ్రాములు లేదా కెప్టెన్ 3 గ్రాములు లేదా ట్రైకోడెర్మ విరిడి 8 గ్రాముల మందును కేజీ విత్తనానికి పట్టించి విత్తుకోవాలన్నారు. విత్తనశుద్ధివల్ల తెగుళ్ళ నుంచి పంటను రక్షించుకోవచ్చని తెలిపారు. రైజోబియమ్ కల్చర్‌ను కూడా వాడితే అధిక దిగుబడులను సాధించవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు స్థానిక వ్యవసాయ సిబ్బంది అంజి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

పీయం కిసాన్ సమ్మాన్ నిధిపై రైతులతో ఏడీఏ ముఖాముఖి:

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పీయం సమ్మాన్ నిధి కింది నిధులు విడుదల చేస్తున్న క్రమంలో రైతులతో సమావేశమై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శుభకర్, ఆర్బీకే సిబ్బంది రామ్మూర్తి, ఆంజనేయులు, భీమేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు తహశీల్దార్ యు.దస్తగిరయ్యకు

ఉరవకొండ తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు

-ఉత్తర్వులు వెలువరించిన జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్

వార్త ప్రభావం

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

ఎట్టకేలకు ఉరవకొండ మండల తహశీల్దార్‌గా విడపనకల్లు మండల తహశీల్దార్ యు.దస్తగిరయ్యకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ ఉత్తర్వులు వెలువరించారు. మండల తహశీల్దార్‌గా ఉన్న సి.కె.శ్రీనివాసులు ఈనెల 7వ తేదీ నుండి 21 వరకు తన వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవు పెట్టగా ఆయన స్థానంలో ఎవరికీ అదనపు బాధ్యతలను అప్పగించకపోవడంతో సర్టిఫికేట్లు ఇతరత్రా విషయాల్లో విద్యార్థులు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై వార్తలో ఈనెల 16వ తేదీన 'తహశీల్దార్ లేక ప్రజలకు తప్పని ఇబ్బందులు..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో అధికారులు స్పందించారు. గుంతకల్లు ఆర్డీఓ కె.శ్రీనివాసులురెడ్డి నివేదిక మేరకు కలెక్టర్ విడపనకల్లు మండల తహశీల్దార్ యు.దస్తగిరయ్యకు ఉరవకొండ మండల తహశీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన రెగ్యూలర్ తహశీల్దార్ సి.కె.శ్రీనివాసులు తిరిగి బాధ్యతలు చేపట్టేంతవరకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించనున్నారు.

వైభవంగా అద్దంకమ్మ దేవి ఆలయ వార్షికోత్సవం

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని పాతపేటలోగల యేళ్ళవారి ఆడపడుచు అద్దంకమ్మదేవి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం జేష్ఠ శుక్ల ద్వాదశి మంగళవారం వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు, పూజలు, మంత్రపుష్పం, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల నుండి కూడా యేళ్ళ వంశీకులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మధ్యాన్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కొనసాగింది.

ప్రత్యేకాలంకరణలో అద్దంకమ్మ దేవి మూలవిరాట్ ←

మంత్రి సవితమ్మకు అభినందనల వెల్లువ

మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న మల్లాపల్లి పంచాయితీ టిపిపి నాయకులు

గోరంట్ల జూన్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మరియు చేనేత టెక్స్టైల్ శాఖ మంత్రి సవితమ్మను విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పార్లమెంట్ కార్యదర్శి దేవ నరసింహప్ప మండల మైనార్టి నాయకులు ఫిరోజ్ భాషా, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించేలా ఆకాంక్షించారు. అలాగే కల్లగేరి గంగిరెడ్డి, రామంజనరెడ్డి, ఆల్తాఫ్,నాగేంద్ర,రిజ్వాన్,అశ్వర్థప్ప,గంగిరెడ్డి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

బాలకార్మికుల నిర్మూలనకు తనిఖీలు

హోటల్స్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న కార్మికశాఖ అధికారులు

గోరంట్ల జూన్ 18 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తున్నామని పిల్లలను ఏ దుకాణం యజమాని అయినా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల పట్టణంలోని వివిధ మెకానిక్ షపులు దుకాణాలు హోటళ్ళలో కార్మిక అధికారులు తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సిడబ్ల్యుసి ఐసిడిఎస్ పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ఏ దుకాణం యజమాని అయినా పిల్లలను పనిలో పెట్టుకుంటే వారపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు రమణారెడ్డి,సత్యనారాయణ,రెడ్స్ సంస్థ ప్రతినిధులు శాభ.రవీంద్ర, గంగరాజు.సిడబ్ల్యుసి అధికారిని లక్ష్మిప్రసన్న,కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

గంగమ్మకు ముక్కుబడి తీర్చుకున్న టిడిపి నాయకులు



గంగమ్మ ఆలయం వద్ద టిడిపి నాయకులు

గోరంట్ల జూన్ 18 ప్రభాతవార్త

గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థులు హిందుపురం టిడిపి పార్ల మెంట్ అభ్యర్థి పార్థసారధి, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవితమ్మ అత్యధిక మోజారిటీతో గెలుపొం దాలని ఆదేవిధంగా టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని గతంలో బోయకొండ గంగమ్మకు గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ జక్కసముద్రం టిడిపి నాయకులు మ్రొక్కుకున్నారు.ఈ మ్రొక్కుబడి ప్రకారం మంగళవారం పాలసముద్రం పంచాయితీ ఉప సర్పంచ్ కమలాకర్‌రెడ్డి టిడిపి నాయకులతో కలసి బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర బీసి వెల్ఫేర్ మరియు చేనేత శాఖమంత్రి సవితమ్మ,పార్థసారధి పేరిట అర్చన చేయించి మ్రొక్కుబడి తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగవర్ధన్‌రెడ్డి,మునీంద్ర,పంచాయితీ అధ్యక్షుడు ఆదిరంగప్ప.వార్డు మెంబర్ శ్రీనివాసులు రెడ్డి,రంగప్ప, శ్రీనివాసులు, గొల్ల అశ్వర్థప్ప,మాసే గంగాద్రి,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమం

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని గలిబి పల్లి గ్రామంలో అంగన్ వాడి పిలుస్తోంది కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతలు, 0-6 ఏళ్ల చిన్నారుల తల్లులను సమావేశపరిచి వారికి పూర్వ ప్రాథమికనవిద్య ప్రాముఖ్యత, అంగన్‌వాడి ద్వారా పిల్లల శారీరక, మానసిక, మేధాశక్తి, అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడి ముద్దు - కన్వెంట్ వద్దు, అంగన్‌వాడి విద్య - ఆటపాటల విద్య అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విద్యార్థులకు విద్యాసామాగ్రి అందచేసిన దృశ్యం

లేపాక్షి, జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం హిందూపురానికి చెందిన వ్యాపారవేత్త మూర్తి నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్షీరలింగేశ్వర, ఉపాధ్యాయులు మురళీ, సతీష్, రామచంద్ర, సాల్మన్, లక్ష్మినారాయణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి అడుగడుగునా నీరాజనం

మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ఘన స్వాగతం పలుకుతున్న ధర్మవరం ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు

ధర్మవరం, జూన్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరంకి మంత్రి సత్యకుమార్ వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి వద్ద నుంచి అశేష ప్రజానీకం అధజక సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా హాజరై రోడ్డుకిరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. క్రేన్ ద్వారా భారీ గజమాలతో ప్రజలు స్వాగతం పలికారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచాలు కాల్చి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా మంత్రికి స్వాగతించేందుకు ఏర్పాట్లు చేశారు. బత్తలపల్లి, గొట్లూరు, ధర్మవరం ప్రధాన కూడళ్ల మీదుగా పట్టణంలో భారీ ర్యాలీతోపాటు కూటమి కార్యకర్తలు బైక్ ర్యాలీల మధ్య మంత్రి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మొదట పట్టణంలోని కదిరి గేట్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. రోడ్డుకిరువైపులా ప్రజలు బారులుగా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలకగా ప్రతి ఒక్కరినీ మంత్రి చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, బిజెపి, జిల్లా అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కళ్లల్లో కన్నీరు కాదు.. ధైర్యం చూడాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

దివ్యాంగుడికి త్రిచక్ర వాహనం అందజేస్తున్న మంత్రి సత్యకుమార్

ధర్మవరం రూరల్, జూన్ 18 ప్రభాతవార్త

ప్రజల కళ్లల్లో కన్నీరు తుడిచి ధైర్యం నింపడానికి తాను వచ్చానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరంకు చెందిన దివ్యాంగ దంపతులు నారాయణస్వామి, లక్ష్మిలకు త్రిచక్ర వాహనం గత ప్రభుత్వంలో ఇవ్వలేదని సామాజిక మాధ్యమాల్లో మీడియో ద్వారా వారు ఆవేదన చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం వచ్చిన వెంటనే ఆ దంపతులను కలిసి వారికి ధైర్యం చెప్పడమే కాకుండా సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగుడు నారాయణస్వామికి వాహనం అందజేయడంతోపాటు, అతడి భార్య లక్ష్మికి బ్యాంకు ద్వారా రూ.50వేలు ముద్ర రుణాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా దివ్యాంగ దంపతులు సత్యకుమార్ ఎదుట త్రిచక్ర వాహనం మంజూరు కోసం గతంలో తాము పడ్డ కష్టాలను చెప్పుకుని కన్నీరు పెట్టుకున్నారు. తాము గత ఐదు సంవత్సరాలుగా వాహనం కావాలని ప్రజా ప్రతినిధులు అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరిగామని అయినా తమ కష్టాలు ఎవరూ వినలేదన్నారు. సత్యకుమార్ యాదవ్ తాము అడగగానే తమ సమస్యను గుర్తించి త్రిచక్ర వాహనం ఉచితంగా అందజేయడమే కాకుండా బ్యాంకు రుణం కూడా ఇప్పించడం సంతోషకరమన్నారు. ఎన్నికల్లో ధర్మవరం ప్రజలు సత్యకుమార్ యాదవ్‌ని గెలిపించి మంచి నిర్ణయం తీసుకున్నారని, మంత్రి అయిన వెంటనే ఆయన తమ సమస్యను తీర్చారని, ఇక మీదట ధర్మవరంలో అందరి కష్టాలు తీరుస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, స్వచ్ఛంద సంస్థ ధర్మవరం ప్రతినిధులు సంధా రాఘవ, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేను బడికి పోతా

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అగళి, జూన్ 18 ప్రభాతవార్త

పాఠశాలలో పునఃప్రారంభం కావడంతో ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో అగళి ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల కెజిబివి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అగళి పుర వీధుల్లో ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. బడి బయట ఉన్న విద్యార్థులు పాఠశాలల్లో చేరాలని, చదవాలని, బడికి పోతున్న విద్యార్థులు సైతం ఉన్నత తరగతులకు చేరాలని ర్యాలీ నిర్వహించారు. చదువు ప్రాధాన్యత గురించి వివరించారు. విలువైన కాలాన్ని విద్యార్థులు చదువుకు ఉపయోగించాలని, ఇప్పుడు అనవసరంగా కాలం వెల్లదీస్తే రాబోవు కాలంలో కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని, వీటన్నింటికీ చదువే ముఖ్యమని చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరద రాజులు, ఉపాధ్యాయులు మంజునాథ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై ఎలుగుబంటి దాడి

ఎలుగుబంటి దాడిలో గాయపడిన రైతులు

పావగడ, జూన్ 18 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని కెటి హళ్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇద్దరు రైతులపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులుతెలిపిన వివరాల మేరకు రైతులు హుత్తన్న (65), దాసన్న (68)లు తమ పొలంలోకి ఎనుములను, మేకలను మేత కోసం తోలుకొని వెళ్లారని సాయంకాలం నాలుగు గంటల సమయంలో ఎలుగుబంటి ఇద్దరిపైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందన్నారు. వీరిని చికిత్స కోసం కెటి.హళ్లి ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. కె.టి.హళ్లి గ్రామం చుట్టుపక్కల పదేపదే ఎలుగుబంటి దాడి జరుగుతుండటంతో అక్కడి రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అరణ్య అధికారులు చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన వారికి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించేలా చూడాలని కోరారు.

బంగారు గొలుసు లాక్కెళ్లిన చోరుడు

పావగడ, జూన్ 18 ప్రభాతవార్త

పావగడ పట్టణ పోలీస్టేషన్‌కు కూతవేటు దూరంలో పెనుకొండ రోడ్డులోని పిడబ్ల్యూడి కార్యాలయం ఎదురుగా ఉన్న రవితేజ ప్రావిజన్ స్టోర్‌లో ఉదయం ఏడు గంటల 15 నిమిషాల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బైక్‌లో వచ్చి మొదట ఐదు కెజిల బెల్లం తర్వాత రెండు కెజిల చెక్కెర అడిగారని చెక్కర ఇచ్చేలోపే సుధా మెడలోని 35 గ్రాముల బంగారు గొలుసు లాక్కెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దరార్యప్తు చేపట్టామన్నారు.

మంత్రి నారా లోకేష్ ను కలిసిన సామకోటి

మంత్రి నారా లోకేష్ కు బాబా చిత్రపటాన్ని బహుకరిస్తున్న సామకోటి

పుట్టపర్తి రూరల్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరులు,ఐటి ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్‌ను శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహుకరించి,పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో రికార్డులు బద్దలు కొట్టిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందని,39ఏళ్ళ చరిత్రలో తొలిసారిగా ఇక్కడి ప్రజలు నారా లోకేష్ మీద గత నమ్మకంతో టిడిపికి పట్టం కట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి కురవ సంఘం నాయకులు బసినపల్లి పార్థసారధి,కురబ సంఘం జల్లా ముఖ్య నాయకులు బెల్లం తిరుపాల్ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కుక్కలమ్మదేవికి విశేషపూజలు

అమరాపురం, జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని గౌడనకుంట గ్రామంలో వెలసిన పురాతన కుక్కలమ్మదేవి ఆలయంలో అమ్మవారికి మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జయరామప్ప ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో అమ్మవారికి విశేషపూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శివరాజ్‌యాదవ్, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్, సీనియర్ టిడిపి నాయకుడు సన్నలింగప్ప, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నేను బడికి పోతా కార్యక్రమం

ర్యాలి నిర్వహిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

బుక్కపట్నం జూన్ 18 ప్రభాతవార్త

బుక్కపట్నం మండల కేంద్రంలోని ఉపాధ్యయుల ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విదార్థులు, ఉపాధ్యాయులు పుర వీధులలో ర్యాలిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ నేను బడికి పొతా అనే కార్యక్రమం ముఖ్యఉద్దేశం బడి బయట ఉన్నటువంటి పల్లలను గుర్తించి,బడి ఈడు పల్లలను,బడి బయట పల్లను ఇంతవరకు పాఠశాలలో చేరని పిల్లలను గుర్తించి నేను బడికి పొతా అనే ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా పాఠశాలలో చేర్పించడమేనని తెలిపారు. 13-06-2024 నుండి 12-07-2024 వరకు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ సహకరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు,ఎంఈఓ గోపాల్‌నాయక్ మరియు మోహన్‌బాబు, ప్రధానోపాధ్యయులు జగదీష్, రెహమాన్,రమాదేవి,ఉపాధ్యాయులు, సిఆర్పీలు, పిటిఐ లు ఐసిడిఎస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ వాహనాల బహిరంగ వేలం

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన గురువారం ఉరవకొండ సెబ్ స్టేషన్ పరిధిలో సెబ్ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వివిధ వాహనాలను బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కిషోర్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వేలాల్లో పాల్గొనదలచినవారు తమ ఆధార్, పాన్ కార్డుల జిరాక్స్ ప్రతులు తీసుకొని 19వ తేదీ సాయంత్రంలోపు ఉరవకొండ సెబ్ స్టేషన్‌లో 3,000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనేందుకు ఎంట్రీ పాసు పొందాల్సి ఉంటుందన్నారు. వేలంలో దక్కించుకున్న వాహనాలకు ఆరోజే మొత్తం డబ్బును జీఎస్టీ 18శాతంతో కలిపి చెల్లించి వాహనాలు తీసుకొని వెళ్లాల్సి ఉంటుందని సెబ్ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌కుమార్ వివరించారు.

రేపు మండలానికి కేంద్ర బృందం రాక

రొద్దం, జూన్ 18 ప్రభాతవార్త

గత రబీలో నెలకొన్న కరువు పరిస్థితులను తెలుసుకునే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటర్ మినిస్ట్రియల్ టీం రేపు రొద్దం మండలంలోని రొద్దం కొట్టాల, చెరుకూరు గ్రామాలలో పప్పు శెనగ పండించిన గ్రామాలలో పొలాలలను పరిశీలించి, పర్యటనలో భాగంగా కేంద్ర బృందం రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొంటారని పెనుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.స్వయంప్రభ తెలిపారు. పర్యటన నిమిత్తం బుధవారం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

03ATP18_03ATP18.qxd 18-06-2024 PM 10:38 Page 1

నేడు ఎమ్మెల్యే రాక

ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 18, ప్రభాతవార్త : నేడు(బుధవారం) పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మండలంలో పర్యటించనున్నారు. తంగేడుకుంట శోత్రియం రైతులకు ఎమ్మెల్యే సింధూ రరెడ్డి రాయితీ వేరుశనగ పంపిణీ చేయ నున్నట్లు కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్‌లు తెలియచే శారు. కనుక మండలంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సజావుగా వారపు సంత బహిరంగ వేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు, జూన్ 18, ప్రభాతవార్త : ఓడిసి వారపు సంతలో క్రయ విక్ర యాలు, బస్టాండ్‌లో లోడిం గ్‌అన్‌లోడింగ్ వసూళ్లకు సంబం ధించి స్థానిక సచివాలయంలో మంగళవారం నిర్వహించిన వే లం పాట సజావుగా జరిగి ంది. సర్పంచ్ గోవిందు అధ్య క్షతన పంచాయితీ విస్తరణ అధికారి రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డిలు బహిరంగ వేలం పాట నిర్వ హించారు. ఈ వేలం పాటలో 9 మంది పాల్గొన్నారు. వీరిలో రామాంజినేయులు అత్యధికంగా రూ 2.05 లక్షలకు పాట పాడి సంతగేటు వసూళ్లకు అర్హత పొందాడు. అదే విదంగా లోడింగ్‌అన్‌లోడింగ్ వసూళ్లు చేపట్టేందుకు మహబూబ్ బాష గరిష్టంగా రూ 84 వేలకు పాడి అర్హత సాధించినట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ సమ్మాన్ యోజన నిధుల విడుదల పట్ల హర్షం

ఓబుళదేవరచెరువు, జూన్ 18, ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్రమోది పిఎం కిసాన్ సమ్మాన్ యోజన 17వ విడత నిధులు విడుదల చేసిన సంద ర్భంగా బిజేపి, టిడిపి నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు రాష్ట్ర ఆర్గానిక్ ఫార్మింగ్ కన్వీనర్ శరత్‌కుమార్‌రెడ్డి, బిజేపి మండల అధ్యక్షుడు రంగారెడ్డి, టిఎన్‌టియుసి నియోజకవర్గ కన్వీనర్ షేక్ నిజాంవలి, మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, కార్యవర్గ సభ్యులు ఆకుతోట హరి, ఆశ్వర్థప్ప, వీరాంజినేయులు, సురేష్, నరేష్, అంజినప్ప, సౌదీ నాగరాజు తదితరులు మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోది చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యన్డీయే పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హమీ మేరకు రైతుల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోది పిఎం కిసాన్ నిధులను విడుదల చేస్తూ తొలి సంతకం చేశారన్నారు. ఇందులో బాగంగా ఆ నిధులను రైతుల ఖాతాల్లో జమచేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.

ఎంపి అంబికా లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచు

ఎంపి అంబికా లక్ష్మినారాయణకు పుష్పగుచ్చం అందచేస్తున్న కొత్తమిద్దె ఓబులేసు

యల్లనూరు, జూన్ 18 ప్రభాతవార్త

అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణను మంగళవారం యల్లనూ రు మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసుతో పాటు మండల టిడిపి నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు అన్సర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రం కమలపా డు రోడ్డు, రాఘవేంద్ర కాలనీ లో వున్న అగాపే ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చా రు. మక్కాల సత్యనా రాయ ణ, సంగీత దంపతులు తమ కుమారుడు తేజేశ్వర్ జన్మది నాన్ని పురస్కరించుకుని ఆశ్రమ లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహ కుడు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేరాంగుల ఆదినారా యణ, అ మ్మమ్మ లక్ష్మి, బంధువులు, మిత్రులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

కోమటికుంట్లలో పోలీసుల పెట్రోలింగ్

గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో మంగళవారం అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి ఆధ్వర్యంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్‌ఐ హేమాద్రిలు పోలీసు సిబ్బం దితో పెట్రోలింగ్ నిర్వహిం చారు. కోమటికుంట్ల గ్రామంలో జోగి నారాయణ స్వామి, దాదన మనోహర్ మధ్య వున్న మనస్ప ర్థల కారణంగా సోమవారం రాత్రి ఇరువర్గాల వారు కర్రలతో దాడిచేసు కున్నారు. ఈ దాడికి సంబంధించి నారాయణస్వామితో పాటు అతని వర్గా నికి చెందిన 7 మందిపై, అదేవి ధంగా మనోహర్‌తో పాటు అతని వర్గానికి చెందిన 7 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో గ్రామంలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతంగా జీవించాల న్నారు. ఎవరైనా అతిక్రమించి దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి హెచ్చరించారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా బీజేపీ ప్రతిఘటన - పాడెపై మోటార్ బైక్‌తో, గాడిదలతో కార్యకర్తల వినూత్న నిరసన

బళ్లారి, జూన్18, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ జిల్లా బీజేపీ కార్యకర్తలు నగరంలో భారీ ప్రతిఘటన చేపట్టారు. నగరంలోని ఈడిగ హాస్టల్ నుంచి వందలాది మంది కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆక్రోశం వ్యక్తం చేశారు. పాడెపై మోటార్‌బైకులు కట్టి శవయాత్ర చేసిన కార్యకర్తలు స్థానిక రాయల్‌సర్కిల్‌కు చేరుకుని బైఠాయించారు. గాడిదల మెడలో సీఎం సిద్ధరామయ్య, డీసీఎం డి.కె.శివకుమార్‌ల ఫోటోలను తగిలించి ప్రదర్శన చేసిన కార్యకర్తలు ఎడ్ల బండిపై ద్విచక్ర వాహనాలు ఉంచి మానవహారం నిర్వహించారు. దీంతో రాయలసర్కిల్ మీదుగా వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఈ సందర్భంలో మాట్లాడిన బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌నాయుడు సీఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీ యోజనలు కొనసాగించేందుకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై భారం మోపారని ఆరోపించారు.

అమరావతికు పయణమైన మంత్రి పయ్యావుల

-వై.రాంపురం గ్రామంలోని ఎర్రిస్వామితాత ఆలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రిస్వామి తాతను దర్శించుకొంటున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం మధ్యాన్నం అమరావతికు పయణమయ్యారు. ఈనెల 24వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో వాటి ఏర్పాట్లకై ఆయన బయలుదేరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన సోమవారం జిల్లాకు విచ్చేసి రాత్రి తన స్వగ్రామం ఉరవకొండ మండలంలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని స్వగృహంలో బస చేసిన విషయం తెలిసింది. ఆయన ఉదయం నుండి మధ్యాన్నం అమరావతికు పయణమయ్యే వరకు క్షణం తీరిక లేకుండా తనను కలసి శుభాకాంక్షలు తెలియ జేయడానికి వచ్చిన అధికారులు, అనధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో కలిసారు. కాగా అమరావతికు పయణమవ్వడానికి ముందు మంత్రి పయ్యావుల కేశవ్ వై.రాంపురం గ్రామంలోని ఇలవేల్పుగా కొలిచే ఎర్రిస్వామితాత ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

మమ్మల్ని శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన ఎంపీఈఓలు

మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీఈఓలు

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

గత 10 సంవత్సరాలుగా బహుళ ప్రయోజన విస్తరణ అధికారులుగా (ఎంపీఈఓలు) వ్యవసాయశాఖలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా పనిచేస్తున్న తమకు నెలకు 35,000 రూపాయల జీతంతో కూడిన శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని కోరుతూ ఉద్యోగులు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించారు. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలో మంగళవారం మంత్రిను మార్యదపూర్వకంగా కలిసి షాలువాకప్పి పూలమాలతో సన్మానించిన అనంతరం ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో డీఎస్సీ ద్వారా రోస్టర్ పాయింట్లు ఆధారంగా జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపిక కావడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాల నుండి చాలీచాలని జీతంతో పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో తమను టీడీపీ సానుభూతి ఉద్యోగులుగా భావించి మమ్మల్ని చాలా చులకనగా చూడటం, కేవలం టీడీపీ హయాంలో నియమించారన్న కారణంతోనే టైమ్‌కు జీతాలు ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా అనంతపురం జిల్లా నుండి చిత్తూరు జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలకు ఓడీ బేసిస్ మీద బదిలీచేసి ఇబ్బందులకు గురిచేశారన్నారు. 12,000 రూపాయల గౌరవ వేతనంతోనే ఇప్పటికీ కొనసాగుతున్నామని దీని కారణంగా మా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఓడీ బేసిస్‌ను రద్దుచేసి మమ్మల్ని మా సొంత జిల్లా అనంతపురం జిల్లాలోని 1,000 హెక్టార్ల విస్తీర్ణం పైబడిన గ్రామాలకు కేటాయిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సంఘం ఉరవకొండ డివిజన్ అధ్య క్షుడు బి.గంగన్న, ఉపాధ్యక్షుడు బోలికొండ, కోశాధికారి నాగరాజు, ఎంపీఈఓలు శివలత, ప్రమీల, మోహన్‌నాయక్, జీవన్, వేనమ్మ పాల్గొన్నారు.

మంత్రిని సత్కరించిన ఆలయాల ఈఓలు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సత్కరిస్తున్న ఈఓలు

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం వివిధ ఆలయాల కార్యనిర్వహణ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. మంత్రి స్వగ్రామమైన పెద్ద కౌకుంట్ల గ్రామంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆయన స్వగృహంలో కలిసిన మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళ ం లక్ష్మినరసింహస్వామి ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, ఉరవకొండలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి (సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి) అంగదాల క్రిష్ణయ్య షాలువాలుకప్పి పూలమాలలతో సత్కరించి స్వామివార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయాల అర్చకులు మంత్రికు వేద ఆశీర్వాదాలు పలికారు.

మంత్రి సత్యకుమార్‌ని కలిసిన బిజెపి నాయకులు

మంత్రిని కలిసి సన్మానిస్తున్న కణేకల్లు బిజెపి నాయకులు

కణేకల్లు, జూన్ 18 ప్రభాతవార్త

ధర్మవరం శాసనసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా అనంతపురం నగరానికి విచ్చేసిన సందర్భంగా కణేకల్లుకు చెందిన బిజెపి నాయకులు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. బిజెపి అనంతపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, పార్లమెంట్ కన్వీనర్ కనం పల్లి చిరంజీవిరెడ్డితో కలిసి జిల్లాలో బిజెపి పార్టీ స్థితిగతులు, బిజెపి పార్టీ జిల్లాలో అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల సీనియర్ నాయకులు గుమ్మడి సత్యనారాయణరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ సభ్యులు మాల్యం విజయ్‌కుమార్, కణేకల్లు మండల బిజెపి అధ్యక్షుడు మల్లయ్యచౌదరి, జక్కలవడికి వన్నూరుస్వామి, ఆదిగానిపల్లి తిప్పారెడ్డి మరియు తిప్పేస్వామి, గనిగేర లాయర్ గోపాల్‌రావు, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు అరుణమ్మ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక వార్తలు

కర్ణాటకలో అనుకూలించని వాతావరణం ద్రాక్షసారాయి తయారీ ఉత్పత్తి లోటు :

వైన్ తయారు చేసే ద్రాక్ష తోటలు.

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో ఈఏడాది ప్రతికూల వాతావరణం వలన వైన్‌ద్రాక్షను పండించే రైతులు నష్టపోయారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు కర్ణాట కలో రెండువేల ఎకరాల్లో నీలిద్రాక్ష పెంపకం జరుగుతుంది. బీజాపూర్, బాగలకోటబెళగావి కలబురగి, బీదర్ బెంగళూరు, చిక్కబళ్లాపుర, మైసూరు చామరాజనగర జిల్లాల్లో రెండువేల హెక్టార్లలో ఏటా ద్రాక్ష పంటను సాగుచేస్తున్నారు. నిరుడు కర్ణాటకలో 224తాలూకాల్లో కరువు ఏర్పడటంతో ద్రాక్ష పండించే రైతులు పంటలను సాగుచేసే వీల్లేక పొరుగు మహారాష్ట్ర నుంచి ద్రాక్షను కొనుగోలుచేసి వైనరీలకు సరఫరా చేశారు. 19చోట్ల వెయ్యి మంది రైతులు ఆయా వైనరీలకు నీలి ద్రాక్షను సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ సేద్యం చేస్తున్నారు. ఈసారి రాష్ట్ర బడ్జెట్‌లో వైన్ అమ్మకాలపై అధికంగా పన్నులు విధించటంతో ఇక్కడి స్థానిక రైతులు నీలి ద్రాక్ష పంట సాగు పట్ల ఇంకా మల్లగుల్లాలు పడుతున్నారు. వాస్తవంగా ఏటా మే నెలలో నీలి ద్రాక్ష పంట చేతికివస్తే వైనరీలకు తరలించి వైన్ తయారీ చేపట్టేవారు. ఈ సారి అలాంటి వాతావరణం లేకపోయే సరికి రైతులు ఈఏడాది నీలిద్రాక్ష పంటను సాగుచేయాలా వద్దా అనే ఆలోచనలో పడ్డారు. దీనికి తోడు ఇక్కడ తయారయ్యే ప్రతీలీటర్ వైన్‌పై 300రూపాయల వరకు పన్నులు చెల్లించాల్సి వస్తుంది. దీనికి సర్కారు కూడా ఎలాంటి స్పందన చూపటం లేదని బీజాపూర్‌కు చెందిన రైతులు ఆరోపిస్తున్నారు. 1980,90వ దశకాల్లో బెంగళూరు నగరం చుట్టుపక్కల 20కిలోమీటర్ల లోపు వేలాది ఎకరాల్లో నీలిద్రాక్ష పంట సాగు చేసేవారు. క్రమేణా ఈ ద్రాక్షతోటలు ఇపుడు లేఔట్లుగా మారి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కోట్లాది రూపాయలు తెచ్చిపెడుతుండటంతో నీలి ద్రాక్షను పండించేవారు కరువయ్యారు. 2019నుంచి ఇప్పటివరకు కర్ణాటకలో 475మిలియన్ లీటర్ల వైన్‌ను తయారుచేయగా ఇది గతేడాది నుంచి తగ్గుముఖం పట్టిందని వైన్ కంపెనీల యజమానులు చెబుతున్నారు.

ఆన్‌లైన్ గేమింగ్ పిచ్చిలో పడి పరీక్షలఫీజును దుర్వినియోగం చేసిన విద్యార్థిని ఆత్మహత్య :

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరులో ఆన్‌లైన్ గేమింగ్ పిచ్చికి ఒక కళాశాల విద్యార్థిని బలైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు లోని మహారాణి క్లస్టర్ యూనివర్శిటి విద్యార్థిని పావని (19) మంగళవారం తన హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కోలారు జిల్లా శ్రీనివాసపుర పట్టణానికి చెందిన విద్యార్థిని, ఈమె తన కాలేజీ ఎగ్జామ్ ఫీజుల కోసం ఇంటినుంచి తీసుకువచ్చిన డబ్బుతో ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొని డబ్బు కొల్పోవటంతో కుటుంబ సభ్యులు మందలిస్తారనే భయంతో ఇవాళ హాస్టల్‌లోని తన గదిలో ఉరేసుకుని మృతి చెందింది. నగర పోలీసులు దీనిని అసహజ మృతిగా దాఖలు చేసుకున్నారు.

బళ్లారి జిల్లా సండూరు తాలూకాలో దేవదారి ఏరియాలో ఉక్కుగనుల తవ్వకాల గురించి ఆటంకం వద్దు : కుమారస్వామి

ఉక్కుపరిశ్రమల రివ్యూ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కుమారస్వామి

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : బళ్లారి జిల్లా సండూరు తాలూకా లోని దేవదారి ఏరియాలో కుదురేముఖ్ స్టీల్ ఐరన్‌ఓర్ కంపెనీ ఉక్కుగనుల తవ్వకాలకు ఇచ్చిన అనుమతుల వలన అక్కడి పర్యా వరణం నాశనం కాకుండా కేంద్ర సర్కారు అన్ని ముందుజాగ్రత్తలు తీసుకుంటుందని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి.కు మారస్వామి చెప్పారు. ఆయన మంగళవారం బెంగళూరు కుద్రేముఖ్ కంపెనీ ఆవరణలో జరిగిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. గత బిజెపి సర్కారు దేవదారి ఏరియాలో 405హెక్టార్లలో ఉక్కుగనుల తవ్వకాలకు అనుమతులు ఇచ్చింది. దీనికి అడవుల నాశనం కాకుండా చూసేందుకు సుమారు 195కోట్ల రూపాయలతో 800 హెక్టార్లలో కొత్త అడవుల పెంపకం మొదలు పెట్టింది. 2019 నుంచి ఇప్పటి వరకు అడవుల పెంపకం జరుగుతూనే ఉందన్నారు. అక్కడ పర్యావరణానికి హాని కలిగించే ఎటువంటి నిర్ణయం తాను తీసుకోబోమని మంత్రి కుమారస్వామి చెప్పారు. కుదురేముఖ్ స్టీలు కంపెనీ గతంలో చిక్కమగళూరు జిల్లాలో కుదురేముఖ ప్రాంతంలో జరిగిన ఉక్కుగనుల తవ్వకాల వలన ఎలాంటి పరిసరాలు దెబ్బతినలేదని మంత్రి చెప్పారు. శివమొగ్గ జిల్లా భద్రావతి పట్టణంలోని విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్‌ను లాభదాయక సంస్థగా రూపొందించి కర్ణాటకలోనే కొనాగించేందుకు అధికారులు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుమారస్వామి సూచించారు. రాష్ట్రంలో పేరు మోసిని విఐఎస్ఎల్ కంపెనీ మూతపడనీ యకుండా కేంద్ర సర్కారు ఆదుకుంటుందని చెప్పారు.

కర్ణాటకలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన గురించి త్వరలో కేంద్ర మంత్రిని భేటీచేస్తాను : మంత్రి ఎంబి.పాటిల్.

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : గుజరాత్ మాదిరిగా కర్ణాటకలోను సెమీకండక్టర్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర సాయం ఇవ్వాలని కోరుతూ తాను త్వరలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిని కలుసుకుని మనవి చేస్తానని భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి.పాటిల్ చెప్పారు. ఆయన మంగళవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమలకు రాయితీలను ఇస్తూ అక్కడ మెక్రాన్ కంపెనీకు 50శాతం ప్రోత్సహ ధనం ఇస్తుందని చెప్పారు. అదే మాదిరిగా మేక్రాన్ అమెరికన్ కంపెనీ కర్ణాటకలోను సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమలు ప్రారంభిస్తే ఇక్కడి సర్కారు కూడా పెద్దఎత్తున రాయితీలు ఇస్తుందని చెప్పారు. కేంద్ర సర్కారు గుజరాత్ ప్రభుత్వానికి పారిశ్రామీక కరణకు నిధుల సాయం అందించినట్లే కేంద్ర మంత్రి కుమారస్వామి ప్రధానిపైన తమ ప్రభావాన్ని చూపి కర్ణాటకకు కూడా ఆర్థిక సాయం ఇప్పించాలని కోరారు. కర్ణాటక నూతన పరిశ్రమల స్థాపనకు తెరిచిన సింగిల్‌విండో పధకం వలన వేలాది పరిశ్రమలు లాభం పొందాయనిచెప్పారు. కొత్త పరిశ్రమల ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే షరతులతో అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.

బెంగళూరు నీటి ధరల పెంపు అనివార్యం : డికె.శివకుమార్

అభివృద్ధి శాఖ మంత్రి డికె.శివకుమార్

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు నగరంలో జలమండలి సరఫరా చేసే నీటిధరలను పెంచు తామని బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డికె.శివకు మార్ చెప్పారు. ఆయన మంగళ వారం బెంగళూ రులో విలేకరులతో మాట్లాడారు .నగరంలో గతంలో 2014లో ఒకసారి స్వల్ప ంగా నీటి ధరలు పెంచాము. ఆతరు వాత జలమండలి ఎన్నికష్టాలు వచ్చి నా పాత ధరలకే నీటిని సర ఫరా చేస్తోందని తెలిపారు. ఈమధ్య కాలంలో బెంగళూరు నగరం బాగా విస్తరించి అనేక కొత్త వసతి ప్రాంతాలకు విస్తరించింది. నగరం విస్తరిస్తున్న భాగాలకు కూడా తాగునీటిని సరఫరా చేసేందుకు బెంగళూరు జలమండలి అపారమొ త్తంలో నిధులు వ్యయంచేస్తోంది. పెరుగుతున్న ఖర్చులను నిభాయి ంచేందుకు జలమండలి నీటి ధరలను పెంచనుందని తెలిపారు. నగరపౌరులపై అధికంగా భారం మోపకుండా నీటి ధరలను పెంచుతామని తెలియజేశారు. వచ్చే రెండునె లల్లో కావేరి అయిదో స్టేజిలో కొత్త ప్రాజెక్టు వలన నిత్యం 700మిలియన్ లీటర్ల నీటిని నగర ప్రజలకు అందుబాటులోనికి తీసుకురానుందని చెప్పారు.

చామరాజనగర జిల్లాలో ముత్తయ్య మురళీధరన్ చేత 1400కోట్లతో బీవరేజేస్ కంపెనీకి పెట్టుబడులు :ఎంబి.పాటిల్

మంత్రి ఎంబి.పాటిల్‌ను భేటీ చేసిన శ్రీలంక క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్.

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రపంచ ప్రఖ్యాత వికెట్ కీపర్ శ్రీలంక క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ కర్ణాటకలోని చామరాజ నగర జిల్లాలో అతిపెద్ద బీవరేజేస్ అండ్ కన్ఫెక్షనరీ ఫ్యాక్టరీ తెరిచేందుకు మంగళవారం బెంగళూరులో భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి.పాటి ల్‌ను కలిశారు. కర్ణాటకలో నూతన కర్మాగారం తెరిచేందుకు అనుమతులు కావాలంటూ ముత్తయ్య మురళీధరన్ కర్ణాటక సర్కారును అప్రోచ్ చేయగా సర్కారు ఆయనకు భూములు ఇచ్చేందుకు సుముఖతను తెలియజేసింది. ఇవాళ ఆయన మైసూరు ప్రాంతంలోని చామరాజనగర జిల్లా కేంద్రంలో బదనేకుప్ప పారిశ్రామిక వాడలో 46ఎకరాల్లో ముత్తయ్య బీవరేజేస్ అండ్ కన్ఫెక్షనరీ ఫ్యాక్టరీ తెరిచేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనికి 1400కోట్ల రూపాయల పెట్టుబడులు పెడతామని మురళీధరన్ ముత్తయ్య చెప్పారు. ప్రారంభంలో వెయ్యికోట్ల రూపాయలతో బీవరేజేస్ కర్మాగారం తెరుస్తారు. తరువాత దానిని విస్తరిస్తారు. దీంతోపాటు ధార్వాఢలోను మరో బీవరేజేస్ కర్మాగారం తెరుస్తామని చెప్పారు. శీతలపానీయాలు మరియు మిఠాయిల కర్మాగారాన్ని కర్ణాటకలోనే తెరుస్తామని చెప్పారు. దీనికి ఇప్పటికే ప్రభుత్వం చామరాజనగర పట్టణంలోని బదనేకుప్ప పారిశ్రామిక వాడలో 46ఎకరాలను నోటిఫై చేసిందని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ క్రికెటర్ కర్ణాటకలో కొత్త బీవరేజేస్ పరిశ్రమను తెరవటం సంతోషదాయకమని మంత్రి చెప్పారు. ముత్తయ్యమురళీధరన్ తెరిచే కొత్త పరిశ్రమలకు సర్కారు తగిన సాయం అందిస్తుందని చెప్పారు.

బెంగళూరు నగర నిర్మాత నాడప్రభువు కెంపేగౌడ మహారాజు జయంతి ఆచరణకు అన్నితాలూకాలకు తలా లక్ష సాయం : ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్.

కెంపేగౌడ జయంతి ఆచరణ గురించిన సభలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్.

బెంగళూరు, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి : అంతర్జాతీయంగా పేరు పొందిన బెంగళూరు నగరాన్ని నిర్మించిన నాడప్రభువు కెంపేగౌడ మహారాజు 515వ జయంతిని భారీ ఎత్తున ఆచరించేందుకు కర్ణాటక ప్రభుత్వం అన్ని తాలూకాల్లోను కెంపేగౌడ జయంతి ఆచరణకు తలా లక్ష రూ పాయల సాయం విడుదల చేస్తుం దని ఉపముఖ్యమంత్రి డికె.శివకు మార్ చెప్పారు. ఆయన మంగళవారం బెంగళూరు విదానసౌధలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలోను కెంపేగౌడ జయంతిని ఘనంగా ఆచరిస్తామన్నారు. కెంపేగౌడ ప్రభువు సాధన గురించి పాఠశాల విద్యార్థులకు చర్చాపోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామ న్నారు. ఏటా మాదిరిగా ప్రతీ తాలూకాలో కెంపేగౌడ జయంతికి మొదట పంపిణీ చేస్తున్న 20రేల రూపాయలతో పాటు అదనంగా ప్రతీతాలూకాకు లక్ష రూపాయల సాయం అందిస్తాము. ఈనెల 27న సర్కారు తరపున కెంపేగౌడ జయంతిని అన్నిచోట్ల దినోత్సవంగా ఆచరించాలి. జిల్లా కేంద్రాల్లోను తలా 50వేల రూపాయలతో ఈ ఉత్సవం ఆచరించాలని తెలిపారు. ఈఏడాది కెంపేగౌడ అ

04ATP18_04ATP18.qxd 18-06-2024 PM 10:07 Page 1

చంద్రన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

- ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారంలోపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలి - విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తును ఎంచుకోండి - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జూన్ 18 ప్రభాతవార్త

చంద్రన్న విద్యాకానుక కిట్లను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతులు మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. మంగళవారం మడకశిర పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆదేశాల మేరకు విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి చదువు చెప్పిన గురువులకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి పెట్టాలని వారు విద్యార్థులకు సూచించారు. పిల్లలు బాగా చదవాలంటే వారికి పౌష్టికా హారం కూడా అవసరమని అందుకోసం బడు లలో మధ్యాహ్న భోజనం సదుపాయం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ం కలిగించిందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటూ ప్రతి విద్యార్థికి బూట్లు, పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి కూరగాయల వ్యాపారం చేసుకునే మహిళతో వారి సమస్యలను తెలుసుకుని వారికి అన్ని విధ్యాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఎంఎస్.రాజు ప్రమాణ స్వీకారం చేసి వచ్చేలోపు పట్టణంలోని రెండు చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే తొలగించి నియోజకవర్గ ప్రజలకు ఏ అపాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ వారికి హుకుం జారీ చేశారు. అంబేద్కర్ సర్కి ల్‌లో నడిరోడ్డులో ఉన్నటువంటి గుంతలను వెంట నే తారు వేసి పూడ్చాలని ఆర్ అండ్ బి డిఈకు సూచించారు. నియోజ కవర్గ వ్యాప్తంగా పాల ఉత్పత్తిని పెంచాలని డెయిరీ యాజమానికి ఎమ్మెల్యే తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, ఎంఈఓ భాస్కర్, బా లికల పాఠశాల హెచ్ఎం రామాం జమ్మ, ఎంపిడిఓ మేరీ, రూర ల్ సిఐ రాజకుమార్, ఉపాధ్యాయులు సుగుణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కౌన్సిలర్‌లు నరసింహరాజు, శ్రీనివాసులు, సీనప్ప, హను మంతు, స త్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, తేదేపా నాయకులు అక్కంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు చంద్రన్న విద్యాకానుక కిట్లు పంచుతున్న ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 18 ప్రభాతవార్త

రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బడిబయట వున్న పిల్లలందరూ బడిలో చేరాలనే నినాదంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం - 2009కి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం మన చిన్నారులను ఈ రోజు నుండే బడికి పంపుదామని మన అమ్మాయిలను చదువుకోనిద్దామని జీవితంలో ఎదగని ద్దామని సచించారు. ప్రతి చిన్నారిని బడికి పంపించడంలో జిల్లా యంత్రా ంగానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం - 2009 సంబంధించి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలోపు పిల్లలందరికి ఉచిత నిర్బంధ విద్యను కల్పించాలని వివిధ శాఖలకు సంబం ధించిన అధికారులందరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలు జరిగే సమయంలో వివాహం జరగకుండా అడ్డుకున్న తరువాత సంబంధిత పిల్లలు, ప్రస్తుతం నిర్వహిస్తున్న చైల్డ్‌లేబర్ రెస్క్యూ డ్రైవ్‌లో బాల కార్మికులుగా గుర్తించిన పిల్లలను తిరిగి లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, బాల కార్మికులను విద్యా శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత బాలలను తిరిగి స్కూళ్లలో చేర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగం పాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిది యాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బిఎన్ శ్రీదేవి, బాలల పరిరక్షణ సమితి అధి కారి మంజునాథ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంటేశ్వరి, చైల్డ్‌హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ (1098) కృష్ణ మాచారి, డిసిపియు సిబ్బంది వెంకట్‌కుమార్, డిఇఒ నాగరాజు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ఏసీఏ సౌత్ జోన్ అండర్-23 ఇంటర్ డిస్ట్రిక్స్ మ్యాచ్‌లు

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 18, ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏసిఏ సౌత్ జోన్ అండర్-23 ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లు జరిగాయి. ఏసిజీ గ్రౌండ్‌లో అనంతపురం వర్సెస్ కర్నూలు జట్ల మధ్య మ్యాచ్ జరిగినది. టాస్ గెలచి అనంతపురం బ్యాటింగ్ ఎంచుకుంది. 38.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. బ్యాటర్ బి.యోగా నంద 62 బంతుల్లో 55, అర్జున్ టెండూల్కర్ 15 బంతుల్లో 21 పరుగు లు, టి.ప్రదీప్ రెడ్డి 43 బంతుల్లో 22 పరుగులు చేశారు. బౌలర్ ఇస్మాయిల్ 4 వికెట్లు, ఖనిష్ 3 వికెట్లు, సుశాంత్ రెడ్డి 2 వికెట్లు తీశారు. కర్నూల్ 48 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేశారు. బ్యాటర్ నయూముల్లా 112 బంతుల్లో 53 పరుగులు, విష్ణువర్ధన్‌రెడ్డి 69 బంతుల్లో 37 పరుగు లు, ఇస్మాయిల్ 14 పరుగులు చేశారు. బౌలర్లు అర్జున్ టెండూల్కర్ 3 వికెట్లు, ఎంకె దత్తారెడ్డి 2 వికెట్లు, దీపక్ 2 వికెట్లు, రోహిత్, రోషన్, ఖాదర్ వలీ తలా ఒక వికెట్ తీశారు. అనంతపురం 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంపైర్లు టి.తిరుపతి రావు, కెఎం షణ్ముగుహం మరియు స్కోరర్ మహేంద్ర. బి.గ్రౌండ్‌లో నెల్లూరు వర్సెస్ చిత్తూర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలచిన చిత్తూరు జట్లు పిల్డ్ ఎంచుకుంది. నెల్లూరు 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 274 పరుగులు చేశారు. బ్యాటర్ నిఖిలేష్ 53 బంతుల్లో 47 పరుగులు, సుతేజ్ రెడ్డి 43 బంతుల్లో 62 పరుగులు, పెంచల్ నారాయణ 27 బంతుల్లో 46, పి.ఖాద్రి 33 బంతుల్లో 46 పరుగులు చేశారు. బౌలర్లు ప్రకాష్ రెడ్డి 2 వికెట్లు, తేజారెడ్డి 2 వికెట్లు తీశారు. చిత్తూరు 49 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 278 పరుగులు చేశారు. బ్యాటర్ సశాంక్ శ్రీవాత్సవ్ 59 బంతుల్లో 75 పరుగులు నాటౌట్, రుషిల్ రెడ్డి 68 బంతుల్లో 71 పరుగులు, ధరణి కుమార్ 90 బంతుల్లో 73 పరుగులు చేశారు. బౌలర్ మాధవ్ 2 వికెట్లు తీశాడు. చిత్తూరు జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంపైర్లు అబ్దుల్ రహిమాన్, ఆర్.చైతన్య, స్కోరర్ నరేంద్ర. ఏసీఏ సెలక్షన్ కమిటీ చైర్మన్ శ్రీహరి, సెలక్టర్ నాగిని కుమార్, ఏడిసిఏ సెలక్టర్ వెంకటేష్, జోన్ సెలక్టర్ శివ, విజయశేఖర్ మరియు ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారిలు మ్యాచ్‌లు తిలకించారు. నేటి మ్యాచ్‌లు బి గ్రౌండ్‌లో అనంతపురం వర్సెస్ కడప, ఏసిజి గ్రౌండ్‌లో చిత్తూరు వర్సెస్ కర్నూలు జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగును.

రుషిల్ రెడ్డి, ధరణి కుమార్, అర్జున్ టెండూల్కర్

సమస్త మానవాళిని ఇబ్బంది పెడుతున్న క్యాన్సర్ వ్యాధి

- సమాజంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఉంది - క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణలో కదిరి ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 18 ప్రభాతవార్త

సమాజంలో విద్య, వైద్యం ఆరోగ్యంచాలా ప్రాధాన్యత ఉందని ప్రభు త్వాలు సైతం చిత్తశుద్ధితో ప్రజల ఆరోగ్యం పట్ల అనేక కార్యక్రమాలు చేపడు తుంటాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో కదిరి డివిజన్ పరిధిలోని వైదాధికారులకు, సిహెచ్ఓలకు ఐదు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మా ట్లాడుతూ..మన బిడ్డలు మన సమాజం బాగుండాలని లక్ష్యంతో పని చేయా లని సూచించారు. గతంలో ప్లేగు వ్యాధి పోలియో వీటిపై పోరాడి వ్యాక్సిన్ కనుక్కోవడం జరిగిందని తెలిపారు. అలాగే కరోనా వ్యాధి వస్తే వ్యాక్సిన్ సైతం కనుగొని అరికట్టడం జరిగిం దన్నా రు. సమస్త మానవాళికి ఇబ్బంది పెట్టేదిగా క్యాన్సర్ వ్యాధి ఉందని, వ్యాధిని గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ శిక్షణా కార్య క్రమం మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బాబా ఫకృద్దీన్, టిఓటి డాక్టర్ అలేఖ్య, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైద్యాధికారులు

ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 17 ప్రభాతవార్త

అర్బన్ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి వెంకటప్రసాద్ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యక ర్తలు సమన్వయంతో పనిచేయడంతో ఘనవిజయం సాధించా మన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి విజయం పట్ల జనసేన జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ హర్షం వ్యక్తం చేస్తూ, అనంత అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, ఇండ్ల కిరణ్ కుమా ర్, అవుకు విజయ కుమార్, న గర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు హుస్సే న్, నగర కార్యదర్శులు కుమ్మ రి మురళి, నాయకులు ఎంసి బాలన్న (అడ్వకేట్), విజయ్ రా యల్, ప్రసాద్, వెంకట సా యి, గోవర్ధన్, హరికృష్ణ, నౌషాద్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానిస్తున్న టిసి వరుణ్

పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత - తేదేపా పుట్టపర్తి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, జూన్ 18 ప్రభాతవార్త

మండలంలోని జెకెపల్లి, కందుకూరుపల్లి గ్రామాల్లో తేదేపా పుట్టపర్తి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కష్టపడిన సీనియర్లకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

ఎటువంటి పరిస్థితుల్లో వారిని నిర్లక్ష్యం చేయమన్నారు. కష్టపడే వారిని ప్రత్యేకంగా గుర్తించి వారికి తగిన పదవులు కల్పిస్తామన్నారు. అలాగే పార్టీలో చేరిన వారు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని వారికి కూడా తగిన గుర్తింపు వుంటుందన్నారు. రాబోవు రోజుల్లో వారికి తగిన న్యాయం చేస్తామ న్నారు. తొందరపడితే సమస్యలు పరిష్కారం కావని పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గంలోని మాజీ జెడ్‌పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ డీలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

130 నగరాలకు అమెజాన్ ఫ్రెష్ విస్తరణ

- ఇంటిముంగిటకు కిరాణా సౌకర్యం

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130 నగరాలకు విస్తరించినట్లు సంస్థ ప్రతినిధులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ఇండియా, అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్, 11వేలకు పైగా పండ్లు, కూరగాయల రకాలను రైతుల నుంచి సేకవరిస్తారన్నారు. 4-స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగబాద్, హౌయార్‌పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 నగరాల్లో వినియోగదారులకు ఇంటి ముంగిటకే తీసుకురావడంతో సమయం ఆదా కావడంతో వారు ఆనందిస్తారన్నారు. తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్, బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజ భరితం పొందుతారన్నారు. భారతదేశంలో కిరాణా షాపింగ్ అమజాన్ ఫ్రెష్ పున: రూపు రిద్దుతోందని డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ చెప్పారు. క్యాష్ బ్యాక్ ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుంచి కస్టమర్లు ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అమెజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం వెబ్‌సై ట్‌పై ప్రత్యేకమైన యాప్-ఇన్- యాప్‌తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని, తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపో కుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆర్డన్, రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుం దన్నారు. ప్రతి నెల ఒకటి నుంచి ఏడు వరకు సూపర్ వేల్యూడేస్‌తో కస్టమర్స్ తమ నెలవారి బాస్కెట్‌ను రూపొందించుకోవచ్చన్నారు.

శ్రీ కాంత్ శ్రీరామ్

హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

- సీనియర్‌పాత్రికేయులను సన్మానించిన రాయసం హరి ప్రసాద్

కదిరి, జూన్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని వేమన బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాయసం హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల లియాఖత్ అలీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం నిర్వహించి తదుపరి జర్నలిస్టులకు సీనియర్ జర్నలిస్టులకు సన్మాన కార్యక్రం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భాస్కర్‌రెడ్డి సత్యసాయి జిల్లా అధ్యక్షులు అత్మారెడ్డి, పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూకా అసోషియేషన్ అధ్యక్షులు ఫకృద్దీన్, బ్లూ మూన్ విద్యా సంస్థల అ ధినేత శివశంకర్, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్ కె.ఆర్.బాలాజీ, ఎపిఎస్ఆర్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ మోక హరి మోహన్ పాల్గొన్నారు. హరిత నేస్తం నిర్వాహకులు హరి ప్రసాద్ మాట్లాడుతూ.. వృత్తి రీత్యా అడవిలో వేలాది మొక్కలు నాటు తుంతాము, కానీ పట్టణ ప్రాంతాల్లో కూడా చెట్లపై అవగాహన పెంచుతూ ప్రజలకు భాగస్వాములను చేయాలనే తలంపుతో ఈ హరిత నేస్తం స్థాపించడమైందని తెలిపారు. రోడ్డు వెడల్పు చేయుటలోను, ఫ్యాక్టరీలు స్థాపించుటలోను, తదితర కారణాలచే ఎన్నో చెట్లను తప్పని పరిస్థితుల్లో తొలగిస్తున్నారు. తిరిగి వాటి స్థానంలో మొక్కలునాటే బాధ్యత అందరిపైనా ఉందని, దీనిని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. సమావేశ తదనంతరం ఆవరణలో మొక్కలు నాటడమైంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

అంబరాన్ని అంటిన వీడ్కోలు సంబరాలు

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆలమూరులో 15 జూన్ నాడు నాలుగవ సంవత్సరపు విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫైనల్ ఇయర్ విద్యార్థులందరూ రంగురంగుల దుస్తులు, మ్యాచింగ్ ఉపకరణాలతో అలంకరించారు. ప్రార్థనా నృత్యంతో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం ఇతర ప్రదర్శనలు జరిగాయి. పివికెకె కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ఔట్‌గోయింగ్ విద్యార్థులందరూ ఎల్లప్పుడూ ఆశ్చర్యపడాలని, వారు ఎక్కడ ఉన్నా ప్రకాశిస్తూ ఉండాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ బి.సహదేవ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకి చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపి, సొంతంగా వ్యవస్థాపకులుగా ఎదిగి ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించే అంత ఎత్తుకు ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం పాత జ్ఞాపకాలను నెమరువే సుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ బి.సహదేవరెడ్డి, పివికెకె నిర్వహణ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఉద్యాన కళాశాల అసోషి యేట్ డీన్ నారాయణరెడ్డి, ఆచార్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రామస్వామి, విద్యార్థి వ్యవహారాల ఇన్‌చార్జ్ డాక్టర్ కొండారెడ్డి, పరిపాలన అధికారి ముత్యాలప్ప, కళాశాల బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రతినిధులు

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై జేఎన్‌టియు విసికి ఫిర్యాదు

- రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఇఎఫ్ డాక్టర్ హెచ్.రామచంద్ర

అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వ కాలంలో జేఎన్‌టియు పని చేస్తున్న బడుగు బలహీన వర్గాలు చెందిన ఉద్యోగస్తులను వేదింపులకు గురి చేసి మానసిక క్షోభకు గురి చేసినారు అందులో వెనుకబడిన వర్గాలు చెందిన ఎండి.నాగభూషణం ఉద్యోగం తొలగించడం అకారణంగా అక్రమ బదిలీలు చేసి రిజర్వేషన్ ఉద్యోగుల మానసిక క్షోభకు గురి చేసి అన్యాయం జరిగిన ఉద్యోగులకు న్యాయం చేస్తారని జేఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్‌కు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డా.రామచంద్ర, రాయలసీమ అధ్యక్షులుఎండి నాగభూషణ, నీలం శివలింగరావు, జేఎన్‌టియు అధ్యక్షులు సాకే బిబి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రాజశేఖర్ యాదవ్

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తెలుగు యువత మాజీ కార్యదర్శి కాయల రాజశేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా నియమించినందుకు, యాదవ సామాజిక వర్గానికి రాష్ట్రంలో పెద్ద పీట వేసినందుకు సీఎం చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియ జేశారు. పల్లా శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ బలోపేతా నికి మరింత కృషి చేస్తారని తెలుగుదేశం పార్టీకి ప్రభుత్వానికి వారదిగా ఉంటూ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడతారని ఆయన పేర్కొన్నారు.

కాయల రాజశేఖర్ యాదవ్

యోగా డేను పురస్కరించుకుని అవగాహన ర్యాలీ

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఇంటర్నేషనల్ యోగ డేను పురస్కరించుకుని జూన్ 20న ఉదయం 7:30 గంటలకు యోగ మీద అవగాహన ర్యాలీ నిర్వహించబడునని నిర్వహకులు పేర్కొన్నారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజీ నుంచి బయల్దేరి టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్‌మీదుగా ఆర్ట్స్ కాలేజీ చేరుకొనును, ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్‌మెంట్ వారు, అనంతపురం పట్టణంలోని అన్ని యోగా సంస్థల వారు పాల్గొను చున్నారు. ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగపు విద్యార్థులు పతాంజలి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, యోగాసనా స్పోర్ట్స్ అసోషియేషన్, బ్రహ్మకుమారీస్, సగ్యసదయవ ధ్యన మండలి, హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్, ప్రైవేట్ విద్యా సంస్థల బాల బాలికలు పాల్గొనున్నారు. యోగ మీద అవగాహన పెంచుటకు, ఈ ర్యాలీలో అధికార, అనధికార ప్రముఖులు పాల్గొననున్నారు. యోగ వ్యాప్తి మీద ఆసక్తి కలిగిన వారందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేకానంద యోగ కేంద్రం వారు విజ్ఞప్తి చేశారు.

టిడిపి మాజీ కన్వీనర్ సుబ్బయ్య సతీమణి అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి పల్లె

రమణమ్మ భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

సుబ్బయ్యను పరామర్శిస్తున్న పల్లె

అమడగూరు, జూన్ 18 ప్రభాతవార్త

అమడగూరు మండల కందుకూరుపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కమ్మల సుబ్బయ్య సతీమణి రమణమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి గ్రామానికి చేరుకుని రమణమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. సుబ్బయ్య, అతని కుమారుడు యుగంధర్‌కు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా వుంటామని హామీ ఇచ్చారు. కమ్మల సుబ్బయ్య తెలుగుదేశం పార్టీకి ఎంతో పాటుపడ్డాడన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి కార్యకర్తకు కమ్మల సుబ్బయ్య అండగా వుంటూ వస్తున్నారని పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ కృష్ణమూర్తి, తెలుగుయువత నాయకులు శ్యామ్‌బాబు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలేనాయక్, మాజీ సర్పంచు శ్రీనివాసులు, మాజీ జెడ్‌పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, ఓడిచెరువు టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ కన్వీనర్ క